క్లుప్తంగా

శివాజీ విగ్రహ ఏర్పాటుకు సహకరించండి



సిరికొండ: మండలంలోని తాటిపల్లి గ్రామంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు సహకారం అందించాలని ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్‌ను ఆదివారం శివాజీ యూత్ సభ్యులు కోరారు. జిల్లాకేంద్రంలో వారు ఆదివారం జగన్‌ను కలిసి, సన్మానించారు. శివాజీ విగ్రహ ఏర్పాటుకు జగన్ సానుకూలంగా స్పందించినట్లు యూత్ సభ్యులు తెలిపారు. సర్పంచ్ తిరుపతి, ఉపసర్పంచ్ సంతోష్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని రావుట్ల గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ తోట భూదేవ్వ రాజన్న, వైస్ ఎంపీపీ తోట రాజన్న ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రఘువాస్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, గంగాదాసు పాల్గొన్నారు.

ముగిసిన టెక్ ట్రోనిక్



నిజామాబాద్‌అర్బన్: నగరంలో కాకతీయ ఒలంపియడ్ విద్యార్థులు శ్రీరామ గార్డెన్‌లో నిర్వహిస్తున్న టెక్‌ట్రోనిక్–2023 ప్రదర్శన ఆదివారం ముగిసింది. ఈసందర్భంగా 500 మంది విద్యార్థులు సుమారు 300 ప్రదర్శనలు చేపట్టారు. వివిధ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో వారు రూపొందించిన ప్రయోగాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ రామోజీరావ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజకీయంగా పోటీపడాలి



ధర్పల్లి (ఇందల్వాయి): నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ రాజకీయంగా పోటీపడాలని, చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఎంపీపీ రమేష్ నాయక్ అన్నారు. ఇందల్వాయి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 10న మాధవ్‌నగర్ సాయిబాబా ఆలయం వద్ద బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ మీసాల చంద్రయ్య వెళ్తున్న కారుపై రాళ్ల దాడి చేసింది బీజేపీ నాయకులే అని సీసీ టీవీ పుటేజ్ ఆధారంగా పోలీసులు నిర్ధారణకు వచ్చారని తెలిపారు. ఎంపీ అరవింద్ తమ నాయకులపై దాడులు చేయించుకొని, బీఆర్ఎస్ పార్టీ నాయకులే దాడులు చేసినట్లు ప్రచారం చేయడం సరికాదన్నారు. నాయకులు దాసు, కుమార్ తదితరులున్నారు.

తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలి



ధర్పల్లి: ఎమ్మెల్సీ కవితపై అసభ్యకరంగా మాట్లాడుతున్న క్యూ న్యూస్ అధినేత తీన్మార్ మల్లన్నపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని భారత జాగృతి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ కన్వీనర్ మల్లెల సాయి చరణ్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం ఆయన మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రూరల్ విద్యార్థి విభాగం కన్వీనర్ రాము, యూత్ కో–కన్వీనర్ విక్కీ, మండల కన్వీనర్ గంగాదాసు పాల్గొన్నారు.

టీఎస్పీఎస్సీ చైర్మన్ రాజీనామా చేయాలి



నిజామాబాద్‌అర్బన్: 'టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ' ఘటనలకు బాధ్యత వహిస్తూ బోర్డు చైర్మన్ జనార్దన్‌రెడ్డి రాజీనామా చేయాలని ఏఐఎస్‌ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం డిమాండ్ చేశారు. నగరంలో సంఘ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పేపర్ లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించాలన్నారు.

ఎట్టకేలకు బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం

- 21వ డివిజన్‌లోని పులాంగ్‌వాగుపై త్వరలో నూతన వంతెన
- వాహనదారులకు తప్పనున్న ఇక్కట్లు



పులాంగ్ వాగుపై ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 21వ డివిజన్‌లో ఉన్న పులాంగ్ వాగుపై త్వరలో నూతన వంతెన నిర్మాణం జరుగనుంది. ప్రస్తుతం ఉన్న వంతెన స్థానంలో పెద్దపైపులు వేసి బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారు. వినాయక్‌నగర్, ఆర్యగనగర్, వెళ్లాలంటే ఎల్లమ్మగుట్ట కాలనీకి చెందిన ప్రజలు ఇక్కడి నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. వీరే కాకుండా చుట్టు పక్కల కాలనీ ప్రజలు సైతం తక్కువ దూరం ఉంటుందని ఈ మార్గం మీదుగానే హైదరాబాద్‌రోడ్‌కు వెళుతుంటారు. వంతెన ఇరుకుగా ఉన్నా సరే, దూరం తగ్గుతుందని రాకపోకలు సాగిస్తున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు సైతం ఈ మార్గం మీదుగా వెళుతుంటారు. ఈక్రమంలో నూతన వంతెన నిర్మాణానికి మోక్షం కలగడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గతంలో చిన్న పైపులతో..

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యేగా యెండల లక్ష్మీ నారాయణ ఉన్న సమయంలో పులాంగ్ వాగుపై వంతెన అత్యంత ప్రమాదకరంగా ఉందని స్థానికులు విన్నవించారు. దీంతో అప్పుడు చిన్న పాటి పైపులు వేశారు. దీంతో స్థానికులకు కాస్త ఉపశమనం లభించింది. అలాగే రాకపోకలు సాగించడం జరుగుతుంది. అయితే ఇటీవల భారీ వర్షాలు కురియడంతో ఇది మరింత ప్రమాదకరంగా మారింది. అయినా దూరం తక్కువగా ఉంటుందని భావించిన స్థానికులు, చుట్టుపక్కల కాలనీవాసులు ఇదే మార్గం మీదుగా ప్రయాణం సాగిస్తున్నారు. ఈక్రమంలో స్థానికులు పడుతున్న ఇబ్బందులు గమనించిన స్థానిక కార్పొరేటర్ తనకు వచ్చిన రూ. 10లక్షల నిధులతో బ్రిడ్జి నిర్మాణానికి పూనుకున్నారు. పెద్దపెద్దగా ఉండే పైపులు వేసి నిర్మాణం చేయడానికి నిధులు మంజూరు చేశారు. భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా ఉండేందుకు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. దీంతో కాలనీ వాసులు, చుట్టు ప్రక్కల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పనులు ప్రారంభిస్తాం

పులాంగ్ వాగుపైన రూ. 10లక్షల నిధులతో సాధా రణ బ్రిడ్జి నిర్మాణానికి కార్యచరణ రూపొందించా రు. పనులను నాలుగు రోజుల్లో ప్రారంభమయ్యే లా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. దీంతో 21వ డివిజన్ ప్రజలతో పాటు చుట్టుపక్కల వారికి, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

– పంచరెడ్డి నర్సుబాయి, 21వ డివిజన్ కార్పొరేటర్

అటెన్షన్ ప్లీజ్..

అధ్వానంగా రహదారి



నిజామాబాద్‌నాగారం: నగరంలోని చంద్రశేఖర్ కాలనీకి వెళ్లే రహదారి నాసిరకంగా నిర్మించడంతో కంకర తేలి అధ్వానంగా మారింది. దీంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: రమేష్, ఆర్అండ్‌బీ ఈఈ

ఫోన్ నంబర్ : 94408 18093

సమాచారం..

రేపు సాయిబాబా ఆలయంలో వేలం

నిజామాబాద్ సిటీ: నగరశివారులోని మాధవనగర్ సాయిబాబా ఆలయంలో మంగళవారం కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో భక్తులు కొట్టిన కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు ఒక సంవత్సరానికి వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో రేపు ఉదయం 11గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు. అలాగే స్వీట్స్ అమ్ముకునేందుకు బహిరంగ వేలం వేయబడుతుందన్నారు. ఆసక్తి గలవారు ఆలయానికి తరలిరావాలన్నారు.

నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గణేష్‌గుప్తా, బీజేపీ నేత ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, తదితరులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని శ్రావ్యగార్డెన్‌లో ఆదివారం ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రమాణ స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్తా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ,రాష్ట్ర మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణగుప్తా హాజరై నూతన కార్యవర్గంతో ప్రమాణా స్వీకారం చేయించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..70 సంవత్సరాల క్రితం నిర్మించిన పట్టణ ఆర్యవైశ్య సంఘం శిథిలావస్థకు చేరుకోవడంతో నూతన భవన నిర్మాణానికి రూ. 1కోటీ 50లక్షలు ఇప్పించినట్లు తెలిపారు. ఆర్యవైశ్య వసతి గృహం నిర్మాణం కోసం రూ. 1కోటీ మంజూరు చేశామన్నారు. పట్టణ సంఘం పైన నిర్మించే జిల్లా సంఘానికి మా నాన్నగారి జ్ఞాపకర్థం రూ. 11లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు మోటురి మురళిగుప్తా, ప్రధాన కార్యదర్శి పురుషోత్తంగుప్తా, కోశాధికారి కిషన్, ఇల్లెందుల ప్రభాకర్, పార్సిరాజు, రవి, శ్రీనివాస్, రఘు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. సిరికొండ: జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి మండలానికి చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు తరలివెళ్లారు. మండలాధ్యక్షుడు బూస రాజు, సభ్యులు శంకరయ్య, ప్రకాష్, మారుతి, అజయ్‌కుమార్‌లు ఉన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి





నగరంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.. ధర్పల్లి మండలకేంద్రంలో..

- కాంగ్రెస్ నాయకుల డిమాండ్
- నగరంలో కేసీఆర్, కేటీఆర్ దిష్టిబొమ్మల దహనం

ఖలీల్‌వాడి: 'టీఎస్‌పీఎస్ పేపర్ లీక్స్'పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామక పరీక్ష పత్రాల లీకేజీపై రాష్ట్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ వారు ఆదివారం నగరంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈసందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి,నగర అధ్యక్షుడు కేశవ వేణు మాట్లాడారు. రాష్ట్రంలో పాలన అధ్వానంగా కొనసాగుతుందన్నారు. యువత తమ జీవితాలను త్యాగం చేసి ఉద్యమిస్తే సోనియాగాంధీ రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. కానీ కేసీఆర్, కేటీఆర్ పాలనలో తెలంగాణలో ఉద్యోగ నియామకాలు అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగ నియామకాల్లో అడ్డగోలు అవినీతి, డబ్బులకు ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని ఆరోపించారు. టీపీఎస్సీ టౌన్ ప్లానింగ్ పరీక్ష పత్రాల లీక్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట ఆన్నారు. మంత్రి కేటీఆర్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ లీకేజీలో ఇద్దరి పేరు చెప్పి ప్రభుత్వం చేతులు దులుపుకుంటుందని, ఈ కుంభకోణంలో ఉన్న పెద్దల హస్తంపై ఆరా తీయలన్నారు. నాయకులు తాహెర్ బిన్‌హుందాన్, సయ్యద్ కైసర్, కార్పొరేటర్ గడుగు రోహిత్, ప్రీతమ్, అంతిరెడ్డి రాజిరెడ్డి, నీరడి భాగ్య, వేణురాజ్, రేవతి, విజయలక్ష్మీ, మల్లాయిక్, ఉషా పోలో, నరేందర్ గౌడ్ ఉన్నారు.

ధర్పల్లి: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీని నిరసిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షుడు ఆర్మూర్ బాలరాజు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి చెలిమెల నర్సయ్య, గంగారెడ్డి ఉన్నారు.

రిజర్వేషన్లు అమలు చేయాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తున్న నేపథ్యంలో ఖచ్చితంగా రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర మాలమహానాడు వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడ్ల నాగరాజు తెలిపారు. నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం 'రిజర్వేషన్ల'పై కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 25న హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి అన్యాయం చేస్తే సహించబోమన్నారు. జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య, కార్యదర్శి నాంది వినయ్, నగర అధ్యక్షుడు ఎడ్ల ధన్‌రాజ్, నాయకులు గంగాధర్, రాజేందర్, సాయన్న, మాధవి, కిష్టయ్య పాల్గొన్నారు.

బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న సంఘ ప్రతినిధులు

నిజామాబాద్ సిటీ: బ్రాహ్మణ సంక్షేమం సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సంఘం ఇందూరు నూతన అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ అన్నారు. నగరంలోని రైల్వే స్టేషన్ రోడ్డులోగల గీత భవనంలో ఆదివారం సంఘం నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. బ్రాహ్మణ సంఘంలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉపాధ్యక్షులు పురుషోత్తం పట్వారి, ఉదయ్, కరుణ శ్రీ,, శశికాంత్ కులకర్ణి, ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్, కోశాధికారి రమేష్ కులకర్ణి, జనగామ చంద్రశేఖర శర్మ, శంకర్ రావు కులకర్ణి, సౌమ్య, వేలేటి గౌరీ శంకర శర్మ ఉన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి



వర్నిలో మాట్లాడుతున్న సీపీఎం నేత శంకర్



ఆర్మూర్‌లో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఎం నేతలు

వర్ని: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వవిధానాలకు వ్యతిరేకంగా ఈనెల 24న సీపీఎం తలపెట్టిన జన చైతన్య బస్సు యాత్ర జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శంకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం వర్ని పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. వర్ని ఏరియాలోని ఆరు మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. అనంతరం శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. ఈనెల 24న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బహిరంగ సభ ఉంటుందని, బహిరంగ సభకు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు విజయ రాఘవన్ హాజరవుతున్నారని తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం యువతకు 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు. జన్‌ధన్ పేరుతో ప్రజల ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని కుచ్చుటోపి పెట్టిందని మండిపడ్డారు. యువత బీజేపీ ఉచ్చులో పడొద్దని కోరారు. సీపీఎం వర్ని ఏరియా కార్యదర్శి నన్నే సాబ్, నాయకులు గంగాధర్, మహమ్మద్ ఖాన్, నాగనాథ్, గాయత్రి, లక్ష్మి, సాయిబాబు, తదితరులు పాల్గొన్నారు .

పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యాలయంలో సీపీఎం నాయకులు జనచైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఎం ఆర్మూర్ ఏరియా కార్యదర్శి వెంకటేష్ మాట్లాడారు. జిల్లాలోని లౌకికవాదులు, మేధావులు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం ఆర్మూర్ ఏరియా కమిటీ సభ్యులు కూతాడి ఎల్లయ్య, సిద్ధ నాగరాజు, తోకట్టి భూమేశ్వర్, పుల్దీప్ శర్మ, గంగాధర్, జోహార్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో వైద్య శిబిరం



రోగులకు మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని నాందేవ్‌వాడలోని మల్లు స్వరాజ్యం ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ట్రస్ట్ కార్యదర్శి రామ్మోహరావు మాట్లాడుతూ.. మల్లు స్వరాజ్యం ప్రథమ వర్ధంతి సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ట్రస్ట్ సభ్యులు ఈవీఎల్ నారాయణ, లావు వీరయ్య, ప్రసాద్‌రావు, నర్సింలు, రమేష్‌బాబు, ప్రసాద్ రావు, భోజరావు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నగర యాదవ్ సంఘం..



నిజామాబాద్ సిటీ: నగరంలోని ఇంద్రపూర్ యాదవ్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ప్రతిసారి కొత్త కార్యవర్గాన్ని సభ్యులు చేతులు ఎత్తి ఎన్నుకోగా, ఈసారి ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్ష పదవికి గుర్రం మల్లేష్‌యాదవ్, నాగుల రవి పోటీపడగా.. అధిక ఓట్లు సాధించిన మల్లేష్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారి రఘు ప్రకటించారు. కాగా ప్రధాన కార్యదర్శిగా నామినేషన్లు వేసిన ఇద్దరు విత్‌డ్రా చేసుకోవటంతో కుంచాల యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పూర్తిస్థాయి కార్యవర్గాన్ని త్వరలోనే నియమించనున్నట్లు నూతన అధ్యక్షుడు తెలిపారు. అనంతరం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలతో ఎన్నికల అధికారులు ప్రమాణా స్వీకారం చేయించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,050	వెండి (కిలో)	70,500
22 క్యారెట్స్	54,436		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	10	24	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	30	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	70	90	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిగడ్డ	15	30
వంకాయ	10	20	గోబిపువ్వు	25	50
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	15	30	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)–10.45
బలగం –1.20 7.45
కబ్జా–4.30,10.30
స్క్రీన్–2– కబ్జా–10.30 ,7.20
పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి–1.30 ,10.40
సార్–4.40
స్క్రీన్–3– పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి–10.35,7.40
షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)–1.25,10.30
బలగం –430

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1– కబ్జా –1.10,4.10,7.10,10.10
స్క్రీన్–2 – పాలానా అబ్బాయి పాలానా అమ్మాయి–2.10,7.50 –బలగం–5.00,10.40
స్క్రీన్–3– షాజమ్ ఫ్యూరీ ఆఫ్ ది గాడ్స్ (ఇంగ్లీష్)–10.50,1.45,7.35,10.30
స్క్రీన్–4– తు జాతిమే మక్కర్–(హిందీ) –12.10,6.10,9.40 – గనా –3.40

దేవి	పాలనా అబ్బాయి పాలనా అమ్మాయి
నటరాజ్	షాజమ్
లలితామహల్	కబ్జా
విజయ్	బలగం

పచ్చలనడ్కుడ విద్యార్థుల విజ్ఞాన యాత్ర



కలెక్టరేట్ వద్ద విద్యార్థులు

వేల్పూర్: పచ్చలనడ్కుడ హైస్కూలు విద్యార్థులు ఆదివారం విజ్ఞాన విహార యాత్రలో భాగంగా జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయాన్ని సందర్శించారు. కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల పనితీరు గురించి హెచ్‌ఎం సురేష్, విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు బాసర పుణ్యక్షేత్రం, ట్రిపుల్ ఐటీ కళాశాలను సందర్శించారు. విజ్ఞాన విహారయాత్ర విద్యార్థులకు భవిష్యత్తులో మంచి స్ఫూర్తిని ఇస్తుందని హెచ్‌ఎం పేర్కొన్నారు. టీచర్లు గంగనర్సయ్య, లింబగిరిస్వామి, షేక్ మదర్, విద్యార్థులు పాల్గొన్నారు.